క్లుప్తంగా

దీపాదాస్ మున్షిని కలిసిన రమేశ్


దీపాదాస్ మున్షీతో రమేశ్

వట్‌పల్లి(అందోల్): కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపదాస్ మున్షీని గట్‌పల్లి (షాద్‌నగర్) మాజీ సర్పంచ్ జి.రమేశ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేయాలని ఆమె సూచించినట్లు రమేశ్ తెలిపారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

హత్నూర(సంగారెడ్డి): ఈ నెల 12న హత్నూర మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ వావిలాల నర్సింహులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దౌల్తాబాద్ సమీపంలోని ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం సాయంత్రం 4గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

రాసోల్‌లో సప్తాహం ప్రారంభం

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని రాసోల్ గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అఖండ హరినామ సప్తాహం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సోమవారం విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు పురోహితులు శ్రీనివాస్ జోషి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు సూచించారు.

బీజేపీలో చేరిక


బక్కారెడ్డికి కండువా కప్పుతున్న ఎంపీ బీబీ పాటిల్

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని తాటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బక్కారెడ్డి ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో గురువారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బక్కారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శ్రీశైలం, చీలపల్లి శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుకార్లు నమ్మొద్దు

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్‌లో పులి సంచరించిందంటూ పుకార్లు చక్కర్లు కొట్టాయి. గురువారం పులి తిరిగిందంటూ అటవీశాఖ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణంరాజు పరిశీలించి పులి సంచారం ఆనవాళ్లు లేకపోవడంతో పుకార్లు నమ్మొద్దని సూచించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

జిల్లావ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పలువురు నాయకులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.


పటాన్‌చెరు: పండుగ శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


మునిపల్లి: చిన్నారుల అలయ్ బలయ్


జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు..


నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి తదితరులు


జహీరాబాద్ టౌన్: గాలి అనిల్‌కుమార్ ఆలింగనం..


పటాన్‌చెరు టౌన్: ముస్లింలతో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు


నారాయణఖేడ్: వేడుకల్లో ముస్లింలు..


కంగ్టి: ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు


రామచంద్రాపురం: శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ సింధురెడ్డి


హత్నూర: ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


సదాశివపేటలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు..


ఝరాసంగంలో...


సంగారెడ్డి: ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు


కోహీర్ ఈద్గాలో...

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య

కొండాపూర్(సంగారెడ్డి): కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య అన్నారు. ఆలిండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కోనాపూర్, మునిదేవునిపల్లి, తేర్పోల్‌లో రైతు సంఘం జెండాలను ఆవిష్కరించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ స్వాతంత్య్ర ఉద్యమ సమయంలో ఆలిండియా కిసాన్‌సభ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించుటలో అఖిల భారత కిసాన్ సభ ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. దున్నే వాడికే భూమి కావాలని, భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా పీడిత, తాడిత ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని గుర్తుచేశారు. సమస్యల నుంచి రైతాంగాన్ని కాపాడాల్సిన పాలకులు కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని వచ్చే గద్దె దింపేందుకు అన్నివర్గాల ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహులు, మండల నాయకులు గోపాల్, నర్సింహులు, శ్రీను, మాణిక్యరెడ్డి, రైతులు కిష్టయ్య, చంద్రయ్య, రత్నయ్య, రాజు, శాంతమ్మ, కరుణమ్మ పాల్గొన్నారు.


మునిదేవునిపల్లిలో రైతులతో మాట్లాడుతున్న నాయకులు

రెండు బైక్‌లు ఢీ

- నలుగురికి గాయాలు

వట్‌పల్లి(అందోల్): రెండు బైక్‌లు ఢీకొని నలుగురికి గాయాలైన ఘటన గురువారం రాత్రి అందోలు మండలం అల్మాయిపేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్ కథనం ప్రకారం.. అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు కృష్ణ, లక్ష్మి జోగిపేట వైపు రాంగ్‌రూట్‌లో బైక్‌పై వస్తున్నారు. అందోలు మండలం అక్సాన్‌పల్లి గ్రామానికి చెందిన విష్ణుగౌడ్, హరిక్రిష్ణగౌడ్ బైక్‌పై సంగారెడ్డి వైపు అదే రోడ్డుపై వెళ్తున్నారు. మార్గమధ్యలో ఎదురెదురుగా ఢీకొని కృష్ణ, లక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. హరికృష్ణ, విష్ణుగౌడ్‌లకు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే హైవే పెట్రోలింగ్ వాహనానికి సమాచారం ఇవ్వడంతో వారిని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు. జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి జాతర

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని ఇమాంనగర్ గ్రామంలో గురువారం మల్లికార్జునస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్, ఆంజనేయులు తదితరులు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నియామకం


సుజాత

హత్నూర(సంగారెడ్డి): కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జిగా హత్నూర మండల పరిధిలోని కొన్యాల మాజీ సర్పంచ్ సుజాతను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులను గురువారం విడుదల చేసింది. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామారావు దేశ్‌పాండే

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని అశోక్‌నగర్‌లో రామచంద్రాపురం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రామారావు దేశ్‌పాండే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు శేషాద్రి, రమణచారి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని బాబుమోహన్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శ్రీశైలం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ కౌన్సిలర్ నామరవికిరణ్ గుప్త, నాయకులు యాకూబ్ తదితరులు ఆస్పత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ మృతుడి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.


మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


పచ్చదనంతో కలకలలాడుతున్న మున్సిపల్ కార్యాలయం

పచ్చని ఒడిలో మున్సిపల్ కార్యాలయం

- పచ్చదనంతో కనువిందు చేస్తున్న మొక్కలు, చెట్లు
- మండు వేసవిలో ఉపశమనం

జహీరాబాద్ టౌన్: కాంక్రీట్‌గా మారిన పట్టణంలో పచ్చదానికి కేరాఫ్‌గా నిలుస్తోంది మున్సిపల్ కార్యాలయం. చుట్టూ చెట్లతో కమ్ముకుని వచ్చి పోయేవారికి మండు వేసవిలో నీడనిస్తున్నాయి. హరితహారం, పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా అధికారులు కార్యాలయం ఆవరణలో నీడనిచ్చే చెట్లు, పూలమొక్కలు నాటారు. మున్సిపల్ కార్యాలయం ప్రధాన గేటుకు రెండు వైపులా గడ్డి పరిచి మొక్కలు నాటారు. కార్యాలయం ముందు ఉన్న పార్కు స్థలంలో మహాత్మగాంధీ, అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి చుట్టూ నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. చెట్లు, మొక్కలు ఎండకుండా సిబ్బంది నీరు పోస్తున్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని షిర్డి సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బాబా దినమైన గురువారం సెలవు కావడంతో అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా బాబాకు ఉదయం కాకడ హారతి, సుప్రభాతం, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నంషిర్డి తరహాలో శేజ్ హారతి నిర్వహించారు. హారతి సమయంలో ఆలయం భక్తులతో నిండిపోయింది. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదం, అన్నదానం వితరణ చేశారు.

ఇశ్రితాబాద్ గ్రామ శివారులో...

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని ఇశ్రితాబాద్ గ్రామ శివారులో ఉన్న సాయిబాబా ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సాయిబాబా విగ్రహానికి పంచామృత అభిషేకాలను భక్తులతో నిర్వహించి అర్చనలు, పుష్పాభిషేకం, జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌రాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగిద్దాం

జిల్లావ్యాప్తంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటాలకు వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జ్యోతిరావుపూలే ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.


పటాన్‌చెరు టౌన్: జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు


నారాయణఖేడ్: జ్యోతిరావుపూలే జయంతిలో పాల్గొన్న నాయకులు


సంగారెడ్డి అర్బన్: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు


సదాశివపేట: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


నారాయణఖేడ్: పూలే చిత్రపటం వద్ద ఎమ్మెల్యే సంజీవరెడ్డి తదితరుల నివాళి


పటాన్‌చెరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు


కొండాపూర్: తేర్పోల్‌లో కేవీపీఎస్ నాయకుల నివాళి


రామచంద్రాపురం: జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


జహీరాబాద్ టౌన్: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీబీసీ నాయకులు


కంగ్టి: తడ్కల్‌లో పూలే జయంతిలో పాల్గొన్న యువకులు


జోగిపేటలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు